మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

కేసముద్రం, మార్చి 12: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు మూడురోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 14న హోలీ, 15, 16వ తేదీల్లో సాధారణ సెలవులు ఉన్నట్లు పేర్కొన్నారు. 17న సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందని తెలిపారు. మార్కెట్ లేని సమయంలో రైతులు పంట ఉత్పత్తులు తీసుకవచ్చి ఇబ్బందులు పడొద్దని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

నర్సింహులపేట, మార్చి 12: రాత్రి వేళ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై మాలోత్ సురేశ్ బుధవారం తెలిపారు. మండలంలోని పడమటిగూడెంలో ఇసుకను అక్రమంగా నిల్వచేసి రాత్రి ట్రాక్టర్‌లో తరలిస్తున్న సమాచారంతో దాడి చేసి సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎల్ ఆర్ఎస్ ఫీజు 25శాతం రాయితీ

డోర్నకల్, మార్చి 12: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఈనెల 31వ తేదీలోగా ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ప్రభుత్వం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మక్కజొన్న పంట ధ్వంసం చేసిన అడవి పందులు

నెల్లికుదురు, మార్చి 12: చేతికందే దశలో మక్కజొన్న పంటను అడవి పందులు పాడు చేసిన ఘటన మండలంలోని మేచరాజుపల్లిలో మంగళవారం రాత్రి జరిగింది. రైతు గుంషావలి తన నాలుగు ఎకరాల్లో మక్కజొన్న పంట సాగు చేశాడు. కొద్ది రోజుల్లో పంట కోయాల్సి ఉండగా మంగళవారం రాత్రి అడవి పందులు ఎకరం వరకు పూర్తిగా ధ్వంసం చేశాయి.

నల్లబెల్లం, పటిక స్వాధీనం

మహబూబాబాద్, (నమస్తే తెలంగాణ) మార్చి 12: పోలీసులు నల్లబెల్లం, పటిక పట్టుకున్న ఘటన మహబూబాబాద్ శివారు అనంతారంలో బుధవారం జరిగింది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ నుంచి తక్కువ ధరకు నల్లబెల్లాన్ని కొని తీసుకొచ్చి పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేశారు. గ్రామంలో ఎండీ పాషా నల్లబెల్లాన్ని అమ్ముతుండగా నాలుగున్నర క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటిక స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గార్ల, మార్చి 12: మండలంలోని బుద్దారం తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులనను పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ బుధవారం ప్రారంభించారు. కట్టా శ్రీను, కందునూరి శ్రీనివాస్, కిషన్, మోతీలాల్, వీరస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-332339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం

- రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతం
- అనేక కష్టాలు పడుతున్న రైతులు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పలుచోట్ల ఎర్రబెల్లి వివాహ వార్షికోత్సవం నిర్వహించిన నాయకులు

బొమ్మకల్లులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సురేందర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు: కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, మార్చి 12: రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతమైందని, కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్‌తో కలిసి బొమ్మకల్లులో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బొమ్మకల్లులో ఎర్రబెల్లి వివాహ వార్షికోత్సవాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దీపిక – సోమనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యేతోపాటు ఎన్నారై కేతిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేయగా చేతి గడియారాన్ని బహూకరించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో వెనుకబాటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయాల్లో తనకు ఇద్దరు నాయకులే నాకు ఇష్టమని, ఒకరు ఎన్టీఆర్, మరొకరు కేసీఆర్ అని, పేదల కోసం పనిచేసే గొప్ప మహనీయులని చెప్పారు. రాష్ట్రంలో రైతాంగంతోపాటు నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. పంటలకు నీళ్లులేక.. రైతన్నలు ఎన్నో కష్టాలు పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ రైతులకు పెద్దపీట వేసి అభివృద్ధి కృషి చేశారని చెప్పారు. రేవంత్‌రెడ్డి రైతులు, ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. నియోజకవర్గంలో అధికారులతో మాట్లాడి సాగునీరు తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ అందించాలని కోరుతున్నట్లు చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో తనకెంతో పరిచయం ఉందని, నియోజకవర్గం, ఉమ్మడి వరంగల్ ప్రజలకు నీళ్లు ఇవ్వాలని కోరి తెప్పిస్తే.. దయాకర్‌రావుకు పేరు వస్తుందని నీళ్లు వద్దని చెప్పి, నీళ్లు రాకుండా.. అంతా కోదాడకు మళ్లించారని తెలిపారు.

ఎర్రబెల్లి పాలనలో అభివృద్ధి బ్రహ్మాండం

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్

రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి చేయగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రిగా పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కృషిచేశారని, కానీ ఇప్పుడు అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే గ్రామాల్లో, తండాల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి గద్దెనెక్కి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని తెలిపారు. బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎం శ్రీధర్, దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, సుధీర్, వెంకట్రామయ్య, వెంకన్న, గంగాధర్‌యాదవ్, ఐలయ్య, సాయిలు, రవి, సమ్మయ్య, శంకర్‌నాయక్, పటేల్‌నాయక్, భిక్షపతి, యూత్ నాయకులు హరీశ్ యాదవ్, రామ్మూర్తి, అనుదీప్ పాల్గొన్నారు.

తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో..

తొర్రూరు: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ఉషమ్మ – దయాకర్‌రావు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకుడు ఎన్నమనేని శ్రీనివాసరావు, మనిరాజు, తుర్పటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకొండ రమేశ్ పాల్గొన్నారు.

మటన్ వండలేదని భార్యను కడతేర్చిన భర్త

కళావతి(ఫైల్)

కురవి(సీరోలు), మార్చి 12: మటన్ వండలేదనే ఆగ్రహంతో భార్యను కొట్టి చంపిన ఘటన సీరోలు మండలం ఉప్పరిగూడెం శివారు బూర్గు చెట్టుతండా గ్రామపంచాయతీ మాంజాతండాలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. సీరోలు ఎస్సై సీహెచ్ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన మాలోత్ బాలు తన భార్య కళావతి(38)ని తెచ్చిన మటన్ వండలేదనే కోపంతో విపరీతంగా కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తల్లి అదే తండా కూతురు ఇంటికి వెళ్లి చూడగా మృతి చెంది ఉంది. బోరున విలపిస్తూ తండా పెద్దలకు విషయం తెలపడంతో సీరోలు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై, మరిపెడ సీఐ రాజ్‌కుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మాలోత్ బాలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్టీ న్యాయవాదుల సమాఖ్య కమిటీ కార్యవర్గం

జిల్లా ఎస్టీ న్యాయవాదుల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్, (నమస్తే తెలంగాణ) మార్చి 12: జిల్లా ఎస్టీ న్యాయవాదుల సమాఖ్య నూతన కమిటీని బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భూక్య మోహన్‌నాయక్, కార్యదర్శిగా లాలు నాయక్ ఎన్నికయ్యారు. వారికి ప్రజా, గిరిజన సంఘ నాయకులు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మహబూబాబాద్, నమస్తే తెలంగాణ, మార్చి 12: పట్టణ శివారులోని సలారుతండా వద్ద రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం సూదనపల్లికి చెందిన కుర్లబోయిన సంపత్ కుమార్ 23 పట్టణంలోని ఓ రైస్‌మిల్లు పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం మిల్లులో పని ముగించుకొని తిరిగి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సలార్‌తండా వద్ద గేదె అడ్డు రావటంతో బండి అదుపుతప్పి కింద పడింది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు పరీక్ష చేసి చనిపోయినట్లు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య అఖిల, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు..

కేసముద్రం: చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు నీటి మునిగి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని పెనుగొండలో బుధవారం జరిగింది. ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన షేక్ ఇమీమ్ తన భార్య, కుమారుడు ఇస్మాయిల్(22)తో కలిసి కొన్ని నెలల క్రితం మండలంలోని పెనుగొండకు ఉపాధి కోసం వచ్చారు. ఇస్మాయిల్ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నాడు. 2రోజుల క్రితం కనిపించకుండాపోగా ఆచూకీ కోసం వెతికారు. బుధవారం సాయంత్రం చెరువులో శవమై తేలాడు. చెరువు సమీపంలో ఇస్మాయిల్ బట్టలు, చెప్పులు ఉండటంతో మద్యం మత్తులో ఈత కొట్టేందుకు చెరువులోకి దిగి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మహబూబాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, బాల్యమిత్రులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఇనుగుర్తి, మార్చి 12: మండలంలోని చిన్నముప్పారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కాలేరు నరహరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం దశదిన కర్మ కాగా చిత్రపటానికి బీఆర్ఎస్ గ్రామ నాయకులు, నరహరి బాల్యమిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.32వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

బొలేరో, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

మరిపెడ, మార్చి 12: బొలేరో, బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం పురపాలక సంఘం పరిధిలోని జాతీయరహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన నరేందర్‌నాయక్, హనుమకొండకు చెందిన గొర్రె కుమార్ మరిపెడ నుంచి మహబూబాబాద్‌కు బైక్‌పై బయల్దేరాడు. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్తున్న బొలేరో వెనుక నుంచి బలంగా ఢీకొని కొంత దూరం బైక్‌ను ఈడ్చుకుంటూ వెళ్లింది. దీంతో బైక్‌పై ఉన్న నరేందర్‌నాయక్, కుమార్ తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఆకేరువాగులోకి నీటిని విడుదల చేస్తాం

- వాగు, ఎండుతున్న పొలాలను పరిశీలించిన అధికారులు
- 'నమస్తే తెలంగాణ' వార్తకు స్పందన

ఆకేరువాగును సందర్శిస్తున్న అధికారులు

తొర్రూరు మార్చి 12: మండలంలోని సోమరపుకుంట తండాలో ఆకేరువాగులోకి నీళ్లు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతుండగా 'నమస్తే తెలంగాణ'లో బుధవారం వార్తను ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు బుధవారం ఆకేరువాగు, పొలాలను సందర్శించి పరిస్థితి సమీక్షించారు. ఈ సమయంలో రైతులు అధికారులను నిలదీశారు. పంటలు ఎండిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు కాపాడేందుకు ఆకేరువాగులోకి తక్షణమే నీరు వదిలేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ డీఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఆకేరువాగులో లభ్యత లేని కారణంగా పంటలకు నీరు అందడంలేదన్నారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్నందున త్వరలోనే కంఠాయపాలెం పెద్దచెరువు నుంచి ఆకేరువాగులోకి నీళ్లు రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. వాగు, పొలాల పరిస్థితిపై నివేదికను పైఅధికారులకు పంపిస్తామని తెలిపారు. తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆమణి, ఇరిగేషన్ ఏఈ గోపి, రైతులు వెంకన్న, శంకర్, బాలాజీ, కిషోర్, రవి, వీరన్న పాల్గొన్నారు.

జేఎల్ ఉద్యోగం సాధించిన గిరిజన బిడ్డ

కుమార్తెతో స్వరూప

మహబూబాబాద్ (నమస్తే తెలంగాణ), మార్చి 12: మహబూబాబాద్ మండల శివారు మారుమూలతండాకు చెందిన యువతి ఉన్నత చదువులు చదివి గెజిటెడ్ ఉద్యోగం సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. మండలంలోని మల్యాల గ్రామ శివారు దామ్యాతండాలోని తోకబోడు తండాకు చెందిన బోడ హథిరాం – బుజ్జి దంపతుల కుమార్తె బోడ స్వరూప మ్యాథమెటిక్స్ విభాగంలో జూనియర్ అధ్యాపకురాలిగా ఉద్యోగాన్ని సాధించింది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తండాలోనే చదివి, ఆరు నుంచి పదో తరగతి వరకు కురవి గురుకుల పాఠశాలలో హాస్టల్‌లో ఉండి చదువుకున్నది. ఆతర్వాత భద్రాచలం గురుకుల ఆశ్రమ హాస్టల్‌లో ఉండి చదివింది. వ్యవసాయ కుటుంబ నేపథ్యమైనప్పటికీ ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ మ్యాథమెటిక్స్ సైన్స్ విభాగంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసింది. ఇటీవల వివాహమైనప్పటికీ కష్టపడి చదివి జూనియర్ అధ్యాపకురాలిగా ఎంపికైంది. భర్త నరేష్, కుటుంబ సభ్యుల సహకారంతో మంచి ఉద్యోగాన్ని సాధించిన బోడ స్వరూపను తండావాసులు, స్నేహితులు అభినందిస్తున్నారు.

అజ్మీరా శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ సైదులు

గ్రూప్-2 ర్యాంకర్‌కు సన్మానం

మరిపెడ, మార్చి 12: తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అజ్మీరా శ్రీకాంత్ ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో 553వ ర్యాంకు సాధించారు. ఈ మేరకు తహసీల్దార్ సైదులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఆర్ఐ శరత్‌చంద్రగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందిస్తున్న వంగాల కుటుంబ సభ్యులు

ఫ్రీజర్ బహూకరణ

నర్సింహులపేట, మార్చి 12: మండలంలోని జయపురం గ్రామానికి వంగాల వారి చారిటబుల్ ట్రస్ట్ వంగాల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్రీజర్ బహూకరించారు. సుమారు రూ.లక్షతో ఫ్రీజర్ బాక్స్ గ్రామపంచాయతీకి అందజేశారు. ఆయన మాట్లాడుతూ జయపురం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైనా చనిపోతే ఈ ఫ్రీజర్ బాక్స్ వినియోగించుకోవచ్చని తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

30శాతం నిధులు కేటాయించాలి

మహబూబాబాద్, (నమస్తే తెలంగాణ) మార్చి 12: రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాకేష్, మురళి, వంశీ, అరుణ్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

పెద్దవంగర, మార్చి 12: సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన అవసరమని హెచ్ఎం పీ.కళాధర్ అన్నారు. బుధవారం మండలంలోని అవుతాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు కల్యాణ్, సంతోష్, అనిత, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్‌కుమార్, రామ్మోహన్, రవి, శ్రీనివాస్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, నరసయ్య, మహబూబ్‌అలీ, సురేందర్, సమ్మయ్య, సోమయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ మాలోత్ కవిత పరామర్శ

మృతుడి తల్లిని ఓదార్చుతున్న మాజీ ఎంపీ మాలోత్ కవిత

కురవి, మార్చి 12: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండలంలోని పెద్ద తండాకు చెందిన గుగులోత్ విజయ్ కుమారుడు గుగులోత్ గోవింద్ మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట మండల అధ్యక్షుడు తోట లాలయ్య, మాజీ ఎంపీపీ గుడిబోయిన రాంచంద్రయ్య, రంజాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రెడ్యా..

చిన్నగూడూరు: మండల కేంద్రానికి చెందిన రేషన్‌డీలర్ గాడిపల్లి సత్యనారాయణ తల్లి మంగమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. బుధవారం దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై మంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు కొమిరెల్లి, దారాసింగ్, జనార్ధన్, ఉప్పలయ్య, శ్రీరాములు, శ్రీశైలం, అంబరీష, శ్రీను, నాగరాజు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి గుడిపూడి నవీన్..

పరామర్శిస్తున్న గుడిపూడి నవీన్‌రావు

మరిపెడ: మండలంలోని తాళ్లఊకల్‌కు చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ కొడికంటి సతీష్ మాతృమూర్తి సీతమ్మ గుండెపోటుతో మృతి చెందగా బుధవారం కుటుంబ సభ్యులను మహబూబాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పరామర్శించారు. వారి వెంట ఆకుల లింగన్న, వెంకటయ్య, ఇరుగు ఎల్లయ్య, రవి, లక్ష్మయ్య, బోయిన్ నాగన్న, చింతలూరి లింగన్న, దామోదర్, రాము ఉన్నారు.

లాజిస్టిక్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

లాజిస్టిక్స్ సేవలు ప్రారంభిస్తున్న రీజినల్ మేనేజర్

కేసముద్రం, మార్చి 12: టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ వరంగల్, ఖమ్మం, కరీంనగర్ రీజినల్ మేనేజర్ రామారావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం లాజిస్టిక్స్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ముఖ్య ప్రాంతాలకు లాజిస్టిక్స్ సర్వీస్ ద్వారా పార్సిల్స్ త్వరితగతిన పంపనున్నట్లు తెలిపారు. బుకింగ్ కోసం 9121444477, 9154298768 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రామయ్య, వేలాద్రి, నరేందర్, శివకుమార్ ఉన్నారు.

గార్లకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

గార్ల, మార్చి 12: మండల కేంద్రం నుంచి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రీజినల్ మేనేజర్ రామారావుకు అఖిలపక్ష నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆయన స్పందించి డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గార్లకు బస్సు సౌకర్యం ఏర్పాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అఖిలపక్ష నాయకులు కందునూరి శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, విశ్వ, హతిరాం పాల్గొన్నారు.

కళాశాల ఇంగ్లిష్ అధ్యాపకుడిగా శ్రీనివాస్

చిన్నగూడూరు, మార్చి 12: జూనియర్ కళాశాల ఇంగ్లిష్ అధ్యాపకుడిగా మండలంలోని పగిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పిండిగ శ్రీనివాస్ బుధవారం నియామకపత్రాన్ని అందుకున్నారు. నెల్లికుదురు మండలం మదనతుర్తికి చెందిన శ్రీనివాస్ కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తూ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా ఇంటర్మీడిట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కొలువుల పండుగ సభలో శ్రీనివాస్ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా నియామకపత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాస్‌కు పలువురు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

తోపుడుబండ్లు అందిస్తున్న సంస్థ మేనేజర్ భరత్‌కుమార్

29 కుటుంబాలకు ఆర్థిక భరోసా

నర్సింహులపేట, మార్చి 12: యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పలువురు నిరుపేదలకు కుట్టు మిషన్లు తోపుడుబండ్లు, వంట సామాన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని ఫకీరతండా జీపీకి చెందిన 29 మందికి తహసీల్దార్ నాగరాజు, సంస్థ మేనేజర్ భరత్ కుమార్ పంపిణీ చేశారు.